
Certified Mutual Fund Distributor & Financial Consultant



RAMESH MAGULURI

Cell: +91 90193 19694

Services:

- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation

RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

అక్టోబర్ : 27 ఆదివారం సంపుటి : 28 సంచిక : 256

## హిందూ సమాజం సంఘటితమవ్వడానికి సత్సంగం ఒక మార్గం





- దేశభక్తి దైవభక్తి సత్సంగం ద్వారానే తెలుసుకోగలం
- విశ్వహిందూ పరిషత్ ప్రాంత సత్సంగ వర్గ సమావేశంలో కేంద్ర కార్యకారిణి సదస్సులు యక్కలి రాఘవులు

అగ్ని న్యూస్,ఒంగోలు (అక్టోబర్ 26): దేవాలయాలు కేంద్రం గా, గృహాల కేంద్రంగా వారానికి ఒకసారి ఒక గంట సేపు హిందూ సమాజం సనాతన ధర్మాన్ని రక్షించడానికి సత్సంగ పేరుతో కలవాలి, సత్సంగ ద్వారా హిందూ సమాజం సంఘటితం కావాలి మరియు సత్సంగం ద్వారా దేవాలయాలు మరియు గోమాత ను రక్షించుకోవాలి...ఈ సత్సంగ లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ గ్రామ, మండల, జిల్లా కేంద్రంలో ఎక్కువ సంఖ్యలో సత్సంగాన్ని ఏర్పాటు చేసి సనాతన ధర్మాన్ని కాపాడాలని విశ్వహిందూ పరిషత్ కేంద్ర కార్యకారిణీ సదస్యులు యక్కలి రాఘవులు తెలిపారు.విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంతా సత్సంగ వర్గ సమావేశం స్థానిక మల్లవరం వాసవి సత్రం నందు శనివారం ప్రారంభించి ప్రసంగించారు.ముందుగా మాతాజీ మహా విద్యానందగిరి నిర్వహిస్తున్న గో గోశాల యందు గోమాతకు పూజలు నిర్వహించారు. కాషాయ ధ్వజమును ఎగరవేశారు. విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంత అధ్యక్షులు నంది రెడ్డి సాయి రెడ్డి అధ్యక్షతన జరిగిన సత్సంగ వర్గలో దక్షిణ ప్రాంత విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు 60 మందికి పైగా పాల్గొన్నారు. సమావేశంలో విశ్వహిందూ పరిషత్

## కొండేపల్లి లో గుడికి తాళం వేసిన టీడీపీ నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 26) : మండలం లోని కొండేపల్లి గ్రామంలో గల ఎల్లమ్మ తల్లి దేవస్థానానికి తాళం వేశారు. మొదటి వార్షికోత్సవ కార్యక్రమం మీరు ఎలా చేస్తారు అంటూ బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఒక వర్గం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు అధికారంలో ఉంది మా పార్టీ ఊరుకునేది లేదు అంటూ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పరిశినేని వెంకటస్వామి, పర్సినేని శీను, పర్శినేని రమణ వీళ్ళ కుమారులు అల్లుళ్లు పరిసినేని కాశీ రావు, పరిశినేని శీను, పరిసినేని సుబ్బరాయుడు, పరిశినేని కాశీ వెంకటేశ్వర్లు, అంజి, చెంచయ్య లు బెదిరిస్తున్నారని మరో వర్గం నాయకులు చెబుతున్నారు.కొండేపల్లి లోని వాల్మీకి కులస్తులు నవంబర్ 3 న కలిసికట్టుగా పండగను చేసుకుందామని వారిని కోరినా వారు స్పందించడం లేదంటూ గ్రామస్తులు ఆరోపించారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఆక్టోబర్ 26):పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో 100 రూపాయల సభ్యత్వ నమోదు చేసుకోవాలని,ప్రమాద బీమాను 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచడంతో పాటు వారి కుటుంబానికి విద్య, వైద్య సహాయాలను కూడా తెలుగుదేశం పార్టీ చూసుకుంటుందని తెలిపారు. పార్టీ శాశ్వత సభ్యత్వం కింద లక్ష రూపాయలతో శాశ్వత సభ్యుడితో పాటు మరిన్ని లాభాలను తెలుగుదేశం పార్టీ వారికి అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తోట మహేష్, కామేపల్లి వెంకటేశ్వర్లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం



- పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 26): కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని జవహర్ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.మొదటగా ఎమ్మెల్యే కందుల ఆయన పార్టీ సభ్యత్వాన్ని రెన్యువల్ చేయించుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ద్యేయం అని,

## హిందూ సమాజం సంఘటితమవ్వడానికి సత్సంగం ఒక మార్గం

మొదటి పేజి తరువాయి

ప్రకాశం జిల్లా అధ్యక్షులు తూనుగుంట మల్లికార్జున రావు ప్రాంత కార్యదర్శి పర్రే కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర సత్సంగ ప్రముఖ పండరీనాథ్ శాలి వాహన జిల్లా కార్యదర్శి ఇనమనమెళ్ళూరి సీతారామయ్య, ఈమని బలరామ్, చిన్మ య మిషన్ స్వామి సత్యార్ఘానంద తదితరులు సమావేశంలో సత్సంగంవలన కలిగే ఉపయోగాలు సత్సంగ నిర్వహణ విధివిధానాలను తెలిపారు. ఈ సందర్భంగా ప్రా ంత సత్సంగ ప్రముఖ్ సోమ సుబ్బారావు మాట్లాడుతూ సత్సంగ్ వర్గ ఆదివారం సాయంత్రం ముగుస్తుందని తదుపరి శిక్షణ వర్గలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ వారి వా రి ప్రాంతాలలో వారానికి ఒకరోజు సత్సంగాన్ని ఏర్పాటు చేసుకొని దైవభక్తి సంబం ధించిన శ్లోకాలు,పద్యాలు, పాటలు, కథలు, దేశభక్తికి సంబంధించిన అమరవీరుల గురించి తెలియ చెప్పాలన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

మొదటి పేజి తరువాయి

వంద రూపాయలు చెల్లించి ప్రతి తెలుగుదేశం కార్యకర్త వారి కుటుంబ సభ్యులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు.పార్టీ సభ్య త్వం నమోదు చేసుకున్న వారికి 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉందని కనుక ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు చేయించు కోవాలని అన్నారు.మార్కాపురం నియోజ కవర్గంలో దాదాపు 50 వేల పార్టీ సభ్యత్వం నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకు న్నామని దానికి ప్రతి ఒక్కరూ సహకరించి లక్ష్యాన్ని పూర్తి చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, కౌన్సిలర్ నాలికొండయ్య యాదవ్, వెంకట రె డ్డి, పఠాన్ ఇబ్రహీం, పఠాన్ ఖాన్, మర్రి కొండలు, షాకీర్, కొప్పుల వెంకటేశ్వర్లు , బత్తుల పుల్లారెడ్డి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోలీస్ స్టేషన్ ఆవరణలో రక్తదాన శిబిరం




అగ్ని న్యూస్,కంభం (అక్టోబర్ 26):పోలీసు అమరవీరుల వారోత్సవా ల్లో భాగంగా ఆదివారం ఉదయం 10 గంటలకుకంభం పోలీస్ స్టేష న్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు కంభం సీఐ మల్లికార్జున తెలిపారుమండలంలోని ప్రజలు, యువకులు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని జయప్రదం చేయాలని సి ఐ కోరారు.రక్తం ఇవ్వద లచిన వారు ముందుగా వారి సమాచారాన్ని తెలపాలని కోరారు.

## అక్రమ రేషన్ కు అడ్డాగా వై.పాలెం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 26): నియోజకవర్గం అక్రమ రేషన్ కు అడ్డాగా మారింది. కూటమి ప్రభుత్వ ం అధికారం చేపట్టిన రెండు నెలల లోనే అక్రమ రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. గత నాలుగు రోజు ల క్రితం ఎర్రగొండపాలెం మండలం అమానిగుడిపాడు నుండి తరలి వెళ్లిన 640 బస్తాలను కంభం వరకు వెంటాడి పట్టుకున్న విషయం విధితమే.గతంలో సైతం దేవరాజు గట్టు వద్ద రేషన్ ను బియ్యం అధికారులు పట్టుకున్నారు.తాజా గా శనివారం తెల్లవారు జామున మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ మెరుపు దాడి నిర్వహించి 600 రేషన్ బియ్యం పట్టుకున్నారు. పక్క సమాచారం మేరకు పట్టణ శివార్లలోని సాయిబాబా నగర్ లో ఏపీ 07టి బి 6786 లారీ లో 600 బస్తాల రేషన్ బియ్యాన్ని లోడ్ చేస్తుండగా ఆకస్మిక దాడి నిర్వహించి పట్టుకున్నారు. అధికారుల దాడులు ప సిగట్టిన నిర్వహణ దారులు కూలీలు లారీలు వదిలిపెట్టి పరారయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు సబ్ కలెక్టర్ తెలిపారు.










ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## శాశ్వత సభ్యత్వం తీసుకున్న యంపి మాగుంట..ఎమ్మెల్యే దామచర్ల





అగ్ని న్యూస్,ఒంగోలు (అక్టోబర్ 26): తెలుగు దేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగాఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ లు లక్ష రూపాయలు చెల్లించి టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ప్రకాశం జిల్లాలో చాలా మంది నాయకులు లక్ష రూపాయల శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు.

## వాహనం ఢీకొని వ్యక్తి మృతి



అగ్ని న్యూస్,పెద్దారవీడు (అక్టోబర్ 26): మోటార్ సైకిల్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. బోడి రెడ్డి పల్లి కి చెందిన దుగ్గెంపూడి వెంకటరెడ్డి, భార్య తో కలిసి కుంట నుంచి బోడిరెడ్డిపల్లి లోని ఇంటికి వెళుతూ ఉండగా వెనుకనుంచి బైక్ ఢీ కొనటం వలన తలకు బలమైన గాయమైంది. వెంటనే క్షతగాత్రుడు వెంకటరెడ్డి ని ఎర్రగొండపాలెం లోని మన్నే రవీంద్ర హాస్పటల్ లో చేర్పించారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలిస్తున్న సందర్భంలో మార్గమధ్యంలో మరణించారు. కాగా బైక్ చోదకుని భుజానికి చిన్న గాయం అయింది అని స్థానికులు తెలిపారు.

## వెలిగొండ కు రూ 2 వేల కోట్లు కేటాయించాలి



### - పార్టీ జిల్లా కార్యదర్శి ఎమ్ ఎల్ నారాయణ పిలుపు

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 26):పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు,ముంపు గ్రామాల బాధితులకు తక్షణమే రూ.2 వేల కోట్లను మంజూరు చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 28 వ తేదీ వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోని అన్ని మండలాల తహసిల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు సమర్పించే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.సిపిఐ నాయకులు ఎస్ కె కాశీం అధ్యక్షతన శనివారం సాయంత్రం స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవన్లో పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల బాధితులకు నేటికీ ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయకపోవడం పాలకుల దుర్మార్గమైన చర్యలకు నిదర్శనమని విమర్శించారు. ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగి 28 సంవత్సరాలు దాటుతున్నప్పటికీ నేటికీ పూర్తి కాకపోవడం ఈ ప్రాంత ప్రజల పట్ల పాలక వర్గాలకు ఎంత చిత్తశుద్ధి ఉందో స్పష్టంగా అర్థం అవుతుందని ఘాటుగా విమర్శించారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడిన పశ్చిమ ప్రాంతం మార్కాపురం డివిజన్ అని అన్నారు. గత ఏడు దశాబ్దాల నుండి పశ్చిమ ప్రాంతం పాలకుల నిర్లక్ష్యానికి,నిరాదరణకు గురవుతూ వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నాయం లేని ఈ ప్రాంతానికి కృష్ణా జలాలే పరిష్కార మార్గమని నాడు సిపిఐ రూపొందించిన మార్గమే వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం అని అన్నారు. ఉమ్మడి ప్రకాశం, ఉమ్మడి నెల్లూరు, ఉమ్మడి కడప జిల్లాలోని దాదాపు 32 మండలాలకు సాగు నీరు అందుతుందని, తద్వారా మూడు లక్షల ముప్పై రెండువేల ఎకరాలకు సాగునీరు, 16 లక్షల మందికి పైగా డ్రింకింగ్ వాటర్ అందుతుందని ఆయన అన్నారు. పశ్చిమ ప్రకాశంలో ప్రజలు త్రాగేందుకు సరైన నీరు కూడా లేదని దాదాపుగా అన్ని గ్రామాల్లో గత్యంతరం లేక ఫ్లోరైడ్ నీరు తాగాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.దీని ఫలితంగా చిన్న వయసులోనే వృద్ధులుగా మారిపోవడం, మరోవైపు కిడ్నీ సంబంధిత వ్యాధితో అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇంతటి అత్యంత కీలకమైన వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని అన్నారు.ప్రాజెక్టు నిర్మాణం కోసం తక్షణం రూ. 2 వేల కోట్ల రూపాయలను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ప్రాజెక్టు నిర్మాణం పనులు పూర్తి చేయాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ఇటీవల రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ని కలిసి ప్రాజెక్టు ఆవశ్యకత గురించి సమగ్రంగా వివరించడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా రాష్ట్ర మంత్రి రామానాయుడు ఈనెల 29 వ తేదీ వెలిగొండ ప్రాజెక్టు వద్దకు రానున్నారని పార్టీ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు.నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం సిపిఐ గత ఐదు దశాబ్దాలుగా రాజీలేని పోరాటాలను కొనసాగించిందని, దాని ఫలితమే నేడు నిర్మాణం తుది దశకు చేరుకుందని అన్నారు. ముంపు గ్రామాల బాధితుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైనా ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పట్టణ సిపిఐ మాజీ కార్యదర్శి పెద్దన్న పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఎమ్మెల్యే కందులను కలిసిన 2 టౌన్ ఎస్సై




అగ్నిన్యూస్,మార్కాపురం(అక్టోబర్26): ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని పట్టణ నూతన టూ టౌన్ ఎస్సై డా. రాజమోహన్ రావు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పట్టణం లో ట్రాఫిక్ నియంత్రణ కోసం కృషి చేయాలని సూచించారు.

## ఘనంగా తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం



### - అధిక సంఖ్యలో శాశ్వత సభ్యత్వాలు నమోదు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(అక్టోబర్26): తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం నిర్వహించారు. నియోజకవర్గం లోని పలువురు నాయకులు తెదేపాకు1,00,000/- రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకున్నారు. వారిలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఒకలక్ష రూపాయలతో శాశ్వత సభ్యత్వం పొందారు. ఆయనతో పాటుగా యర్రగొండపాలెం మండల అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్,త్రిపురాంతకం మండల టీడీపీ అధ్యక్షులు మేకల వలరాజు యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ లు కంచర్ల సత్యనారాయణ గౌడ్,శనగా నారాయణ రెడ్డి, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి,యూనిట్ ఇంచార్జ్ లు తోట మహేష్ నాయుడు,కొత్తమాసు అనంత వెంకట సుబ్రహ్మణ్యం, యర్రగొండపాలెం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు అనుమాలశెట్టి సుబ్బారావు, వీరభద్రాపురం టీడీపీ నాయకులు పసుపులేటి వెంకట నారాయణ,దోర్నాల మండలం చిన్నగుడిపాడునాగ మల్లికార్జున, యర్రగొండపాలెం పట్టణ టీడీపీ నాయకులు ఆడుసుమల్లి రామచంద్రయ్య,బోయలపల్లి సర్పంచ్ పాలడుగు వెంకట కోటయ్య, మాజీ ఎంపిటిసి మాగులూరి వెంకటేశ్వర్లు లు శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు.

## విలువలతో కూడిన రాజకీయం చేయాలి



### - అక్రమ వ్యాపారాలు చేసేది మీరే

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 26): రాజకీయంలో నైతిక విలువలు ముఖ్యమని ఏ నాయకుడైన విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని మాజీ ఏఎంసీ చైర్మన్ వైఎస్ఆర్సిపి నాయకులు ఉడుముల శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా శాసనసభ్యులు అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, అందులో అందరికీ వాటాలు ఉన్నాయని తెలియజేశారన్నారు. ఈ విషయమై ప్రభుత్వం అధికారం చేపట్టిన 150 రోజులలో నియోజకవర్గంలోజరుగుతున్న అక్రమ దందా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసుల పై ప్రశ్నించామన్నారు... అలాగే కొందరిని ఇబ్బందులు పెడుతున్న నేపథ్యంలో చేసే వ్యాపారాలు అక్రమమా సక్రమమా అని తాము ప్రశ్నించామన్నారు. తన వద్ద ఆధారాలు ఉన్నాయని తాను నిరూపించుకున్నట్లే వారు కూడా నిరూపించుకోవాలని అలా కాక చీరలు గాజులు అమ్ముకునే వారు నన్ను విమర్శించేవారా అంటూ కించపరిచే విధంగా మాట్లాడటం రాజకీయ నాయకుల లక్షణం కాదన్నారు. 25 సంవత్సరాల క్రితం విమర్శించిన నాయకుడికి వారి తండ్రికి రెండు ఎకరాల పొలం ఉండేదని.మరి ఇప్పుడు కోటి రూపాయలు టాక్స్ కడుతున్నానని చెప్పటం రాజకీయ అవివేకం అన్నారు. ఎన్ని అక్రమాలు చేయకుంటే ఎంతమంది చావుకు కారణం కాకుంటే ఎంతమంది తల్లుల తాళిబొట్లు తెంచకుంటే ఈ స్థాయికి వచ్చావు అని ఆయన ప్రశ్నించారు. మరోసారి వ్యక్తిగత విమర్శలు చేస్తే పర్యవసానం తీవ్రంగా ఉంటుందని అన్నారు. గత మా ప్రభుత్వంలో మీ బంధువు రాచకొండ పంచాయితీలో విధులు నిర్వహించారని ప్రస్తుతం మీరు మాత్రం వైఎస్ఆర్ సీపీకి చెందిన ఏ ఒక్కరు నియోజకవర్గంలో పనిచేయకూడదు అంటూహుకుం జారీ చేయడం ప్రజలపై మీకు ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుంది అన్నారు మాజీ మంత్రి సురేష్ పై వ్యాఖ్యానించారని మరి నీ టింబర్ డిపోను కాపాడుకొనడానికి ఎన్నిసార్లు ఆయన గృహం చుట్టూ ప్రదక్షిణలు చేశావో నువ్వు మర్చిపోయిన ఎవరు మరువరున్నారు. తాను పార్టీ పుట్టుక నాటి నుండి విధేయుడుగా ఉన్నానని రాష్ట్రప్రభుత్వం పదవులు ఇచ్చిందని మరి నీ మల్లపాలెం గ్రామంలో ఏనాడైనా టిడిపి గెలిచిందా గెలిపించుకున్నావా అంటూ ప్రశ్నించారు. మేము నియోజక వర్గంలో జరుగుతున్న అక్రమ రేషన్ దందా గురించి మాట్లాడితే వాటి విషయాలు పక్కన పెట్టి అడ్డగోలుగా సంస్కారహీనంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పేదల రేషన్ పై అమ్మకాలు ఏమిటి నాకే రేషన్ ఇవ్వాలి లేకుంటే నీ డీలర్ షిప్ ను రద్దు చేస్తామంటూ బెదిరించిన విషయం నియోజకవర్గ ప్రజలందరికీ విదితమే అన్నారు. ఇప్పటికైనా రాజకీయాలను పక్కనపెట్టి వ్యక్తిగత విమర్శలకు తావు లేకుండా పేదలకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యత నడుచుకోవాలని ఇలాగే వ్యక్తిగత విమర్శలు చేస్తూ పోతే పూర్వ తరాల నుండి అంతా బయటికి వస్తాయన్నారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడారు.కార్యక్రమంలోమండల కన్వీనర్ ఓబుల రెడ్డి, సర్పంచులు సత్తిరెడ్డి, వెంకటేశ్వర్లు నాయక్, కోటిరెడ్డి లతోపాటు బాల గురవయ్య,కోటేశ్వరరావు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బంధు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (అక్టోబర్ 26): పెద్ద దోర్నాలలోని స్థానిక శ్రీశైలం వెళ్లే రహదారిలో శ్రీనివాస లాడ్జ్ పక్కన ఆపద్బంధు సర్వీస్ సొసైటీ మన ఆపద్బంధు బ్లడ్ సెంటర్ ఫౌండర్ ప్రభుత్వ వైద్యులు సాయి కిరణ్ రెడ్డి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద దోర్నాల్లోని భారతి సిమెంట్, జయ గోవర్ధన ట్రేడర్స్ జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాన్ని పెద్ద దోర్నాల పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు రిబ్బన్ కత్తిరించి లాంఛనంగా ప్రారంభించారు. ఈ క్రమంలో ప్రభుత్వ వైద్యులు సాయికిరణ్ రెడ్డి మాట్లాడుతూ రక్తదాన శిబిరాల వలన తమ చారిటీ ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింత స్త్రీలకు, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు, ప్రాణ అపాయ స్థితిలో ఉన్నవారికి అత్యవసర సేవలు అందిస్తూ తమవంతుగా సహకరిస్తున్నామన్నారు.ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేసినట్లయితే మరింత ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ రక్తదాన శిబిర నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. రక్తదాన శిబిరంలో పెద్దదోర్నాల పరిసర ప్రాంత యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ వైద్యులు సాయికిరణ్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్ అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శివ కోటేశ్వరరావు, ఆపద్బంధు సర్వీసెస్ సొసైటీ, మన ఆపద్బంధు బ్లడ్ సెంటర్ నిర్వాహకులు, సాయి కిరణ్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో డిసెంబరు 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ విలువలు




(అగ్ని ప్రతినిధి, అమరావతి)ఏపీలో ఆస్తుల క్రయ,విక్రయాల రిజిస్ట్రేషన్ విలువలను డిసెంబరు 1 నుంచి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయం గా నిర్ణయించింది. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆమోదంతో అధికారిక ప్రకటన రానుంది. జిల్లా సంయుక్త కలెక్టర్ స్థాయిలో కమిటీలు ఏర్పాటుచేసి రిజిస్ట్రేషన్ విలువల తీరుపై రెండున్నర నెలల నుంచి రిజిస్ట్రేషన్, స్టాంపులశాఖ కసరత్తు చేస్తోంది. కనిష్ఠంగా 10 నుంచి గరిష్టంగా 20 శాతం వరకు రిజిస్ట్రేషన్ విలువలు పెంచే అవకాశం ఉంది.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు జెడ్పి హెచ్ఎస్ (బాయ్స్) విద్యార్థి ఎంపిక



అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 26) : కందుకూరు లోని టి ఆర్ ఆర్ కాలేజ్ గ్రౌండ్ నందు శుక్రవారం జరిగిన అండర్ 17 బాలుర అథ్లెటిక్ పోటీలలో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థి చిరంజీవి 110 మీటర్ల హర్డిల్స్ నందు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని జెడ్ పి హెచ్ ఎస్ (బాయ్స్) పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మునగాల. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మా పాఠశాల నుంచి ప్రకాశం జిల్లా జట్టు తరుపున రాష్ట్రస్థాయిలో జరిగే అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన వి.చిరంజీవిని అభినందించారు. విద్యార్థి దశలో క్రీడలలో ప్రతిభ చూపించిన విద్యార్థులు తమ జీవిత కాలంలో అత్యున్నత వ్యక్తిత్వం గల వ్యక్తులుగా అభివృద్ధి చెందగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎం. జాహ్నవి ప్రియ, చెన్న కృష్ణ, ఉపాధ్యాయులు, రమేష్, కొండయ్య, సమీవుల్లా, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో మహిళ మృతి



అగ్ని న్యూస్,పెద్దారవీడు(అక్టోబర్ 26): మండలంలోని వైడి పాడులో ఇంట్లో బట్టలు ఆరవేస్తుండగా ప్రమాద వశాత్తూ సర్వీస్ వైర్ తగిలి విద్యుదాఘాతంతో బలుసుపాటి అచ్చమ్మ (50) అనే మహిళ మృతి చెందింది. పక్కన ఉన్న వారు కాపాడే ప్రయత్నం చేసే లోపునే మహిళ ప్రాణం విడిచింది. దీంతో ఆ కుటుంబం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ప్రమాదాల నివారణకు చెట్లను తొలగించిన ఎస్సై అనిల్ కుమార్



అగ్ని న్యూస్,పెద్దారవీడు (అక్టోబర్ 26): మండలంలోని గొబ్బూరు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతు ఎన్నో ప్రాణాలు పోవడం మనందరికీ తెలిసిన విషయమే. పెద్దారవీడు ఎస్సైగా అనిల్ కుమార్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలపై దృష్టి పెట్టారు. ప్రమాదాల నివారణకు చెట్ల పొదలనుఆయనే దగ్గరుండి తన సిబ్బందితో కలిసి జెసిబి సహాయంతో చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించాలని, వాహనం నడిపే సమయంలో మద్యం సేవించకూడదని సూచించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులకు తరలించ కూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

అగ్నిన్యూస్,గిద్దలూరు(అక్టోబర్26): డిసెంబర్ 14 న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ఏ. ఓంకార్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. గిద్దలూరు కోర్టు పరిధిలోని న్యాయవాదులకు, పోలీస్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు,మునిసిపల్ అధికారులకు,బ్యాంకు అధికారులకు, టెలిఫోన్ డిపార్ట్మెంట్ అధికారులకు శనివారం న్యాయమూర్తి సమీక్ష సమావేశం నిర్వహించారు. కక్షిదారులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకునేలా తగిన చర్యలు తీసుకోవలసినదిగా ఆయన తెలియజేశారు. హైవేలపై ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు హితవు పలికారు. జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 పోస్టర్లను జడ్జి పోలీస్ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ మాట్లాడుతూ రాజీపడదగిన క్రిమినల్ కేసుల్లో కక్షిదారులకు అవగాహన కల్పించి, వారి కేసులను రాజీ చేసుకునేలా చూడాలని, తద్వారా ఇరుపక్షాలు సంతోషపడతారని తెలియజేశారు. సివిల్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భరణం కేసులు, టెలిఫోన్ కేసులు, బ్యాంకుల ప్రీలిటిగేషన్ కేసులు, రాజీ చేసుకోవాలని జడ్జి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ట్రెజరర్ ఎం.రంగారెడ్డి, న్యాయవాది సంగీతరావు ఏ. జి. పి, న్యాయవాదులు పి. రాజశేఖర్ రెడ్డి ,కె.హిమ శేఖర్ రెడ్డి,జె. రంగమోహన్, కే. పోలయ్య, ఎం. పిచ్చయ్య యాదవ్, కే. జనార్దన్ రాజు, షేక్ ఆదిల్, కంభం ఇన్స్పెక్టర్ కే. మల్లికార్జున, గిద్దలూరు ఇన్స్పెక్టర్ కె.సురేష్ రాచర్ల ఎస్సై పి.కోటేశ్వరరావు, బేస్తవారిపేట యస్.ఐ. యస్.వి.రవీంద్రా రెడ్డి, అర్ధవీడు ఎస్సై బి.పవన్ కుమార్, కోమరోలు యస్.ఐ.జి నరసింహారావు, కంభం హెడ్ కానిస్టేబుల్, కోర్టు కానిస్టేబుల్స్ , గిద్దలూరు తాహసిల్దార్ ఎం.ఆంజనేయ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ జూనియర్ టెలికం ఆఫీసర్ పి. రాజేష్ కుమార్, ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ ఎం శ్రీనివాసరెడ్డి ,యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ పి.వి.వి.ఎస్.ఎన్. మూర్తి, గిద్దలూరు నగర పంచాయతీ మేనేజర్ బి.వి.రంగారావు,నగర పంచాయతీ రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎస్.కె జె.ఖాదర్ వలీ పాల్గొన్నారు.





# వసతి గృహాలను తనిఖీ చేసిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఓంకార్

అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 26): ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, అమరావతి వారి ఆదేశాల మేరకు గిద్దలవారు మండల న్యాయ సేవాధికారసంస్థ వారి ఆధ్వర్యంలో గిద్దలూరు లోని ప్రభుత్వ బి.సి బాలికల హాస్టల్, ప్రభుత్వ బి.సి బాలుర హాస్టల్ ,ప్రభుత్వ బి.సి కాలేజీ బాలుర హాస్టల్, ఆది ఆంధ్ర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలోని మానసిక వికలాంగుల హాస్టల్ ను గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. బి.సి.బాలికల హాస్టల్ నందు వాన నీరు హాస్టల్ లోపలికి రావడం పట్ల ఆరా తీశారు. బాలుర హాస్టల్ నందు మురుగు నీరు బయటకు పోయేందుకు సరైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బాత్రూంల నిర్వహణ పట్ల, మురికి నీరు నిలువ ఉండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటి నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల విద్యార్థులకు దోమలతో ఇబ్బందులు ఏర్పడకుండా, వ్యాధులు ప్రబలకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలందరూ శ్రద్ధగా చదువుకొని మంచి పౌరులుగా ఎదగటానికి హాస్టల్లో సరైన సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. వారికి మంచి ఆహారం, మంచి త్రాగునీరు, మంచి గాలి, వెలుతురు వచ్చేట్లు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే వారి పై అధికారులకు తెలియచేయాలన్నారు.

# విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ పై అవగాహన



అగ్నిన్యూస్,గిద్దలూరు(అక్టోబర్26):పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలోభాగంగా గిద్దలూరులోని అనూష పబ్లిక్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జిలాని పాల్గొని విద్యార్థులకు స్టేషన్గురించి కేసులగురించి వివరించారు.






# టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- మెట్టు శ్రీనివాసరెడ్డి

అగ్ని న్యూస్,పెద్దారవీడు (అక్టోబర్ 26): మండలంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు మండల నాయకులు, కార్యకర్తలు నడుం బిగించి విజయవంతంగా పూర్తి చేయాలని టిడిపి మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాసులురెడ్డి కోరారు. దేవరాజుగట్టు పార్టీ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నూతనంగా ప్రారంభించిన సభ్యత్వం ఉంటే ప్రతి కార్యకర్తలకు ధైర్యం,భరోసా ఉంటుందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ఆవిర్భవించిన టీడీపీ ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తోందని తెలిపారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ఒక పక్క రాష్ట్రంలో పార్టీ బలోపేతం కావటంతో పాటు మరో పక్క రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు పోతోందన్నారు. టీడీపీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ఇక నుంచి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ లభిస్తుందన్నారు.నియోజకవర్గంలో ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సారధ్యంలో ప్రతి ఒక్క కార్యకర్త ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం




అగ్ని న్యూస్,పెద్దారవీడు (అక్టోబర్ 26):మండల కేంద్రమైన పెద్దారవీడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్దారవీడు మండల టిడిపి మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త 100 రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకోవాలని, వారితోపాటు ప్రతి కుటుంబంలో టిడిపి సభ్యత్వ నమోదు చేయించాలని సూచించారు. గతంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం చేసుకున్న వారికి రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా ఉండేదని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు లక్షల బీమాను ఐదు లక్షల రూపాయలకు పెంచడంతో పాటు వారి కుటుంబానికి విద్య, వైద్య సహాయాలను కూడా తెలుగుదేశం పార్టీ చూసుకుంటుందని అయన తెలిపారు, టిడిపి పార్టీ శాశ్వత సభ్యత్వం లక్ష రూపాయలు చెల్లించినట్లయితే శాశ్వత సభ్యుడితో పాటు మరిన్ని సదుపాయాలను తెలుగుదేశం పార్టీ వారికి అందిస్తుందని గొట్టం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాలలో తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ ఇంచార్జీలు, సేవా మిత్రులు, విద్యా కమిటీ చైర్మన్ లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు సభ్యత్వ నమోదు ప్రక్రియను చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గొట్టం రామనారాయణరెడ్డి, వల్లూరి సుబ్బారెడ్డి,గొట్టం వేంకటేశ్వరరెడ్డి , గొట్టం రామకృష్ణారెడ్డి, వేశపోగు సాల్మన్ రాజు, పిక్కిలి వీరయ్య , బొమ్మన బోయిన శివయ్య , ఆలేటి ప్రకాశం, అల్లు నారాయణ రెడ్డి , పిక్కిలి రాంబాబు , ఆవుల మంద బాలకృష్ణ , సంకుల రంగారావు , చెరుకుల రామచంద్రారెడ్డి ,తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు ఉన్నవారికి తీపికబురు



(అగ్ని ప్రతినిధి ,అమరావతి )ఏపీలో రేషన్ కార్డులు ఉన్నవారికి ప్రభుత్వం తీపికబురు వినిపించింది. వచ్చే నెల నుంచి రేషన్ కార్డుదారులకు కందిపప్పు, చక్కెర అందించాలని నిర్ణయించింది. బహిరంగ మార్కెట్లో కందిపప్పు ధరలు చుక్కలను అంటుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కందిపప్పు, చక్కెర కూడా ఎంఎల్ఎస్ పాయింట్లకు చేరుకున్నాయి. రేషన్ కార్డుదారులకు కేజీ కందిపప్పు రూ.67, పంచదార అరకిలో రూ.17లకు అందివ్వనున్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(అక్టోబర్ 26): విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న రామావత్ శివకుమార్ నాయక్ కందుకూరులో జరిగిన జస్టి నెంబర్ అప్లిటిక్స్ 400 మీ పరుగు పందెం లో రెండవ స్థానం సాధించి శ్రీకాకుళం లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు శివకుమార్ నాయక్ కు అభినందనలు తెలిపి రాష్ట్ర స్థాయి పోటీలలో మొదటి స్థానంలో నిలవాలని ఆశించారు.

## ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)